కులమతాలకతీతం మొహర్రం పండుగ

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గణపురం, జూలై 16 : కుల మతాలకతీతంగా మొహర్రం వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని సాయిటీ ఎదుట ఏర్పాటు చేసిన పీరీల మండపం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దట్టి కట్టి పీరీలను మోస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మొహర్రం వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయకులు విడిదినేని అశోక్, చోటేమియా, వడ్లకొండ నారాయణగౌడ్, మోటపోతుల శివశంకర్ గౌడ్, మామిండ్ల మల్లికార్జున్‌గౌడ్, కటుకూరి శ్రీనివాస్, దుగ్యాల నారాయణ రావు, ఓరుగంటి కృష్ణ, దూడపాక పున్నం, జానీ, సోషల్ మీడియా కన్వీనర్ జోడు ప్రదీప్ పాల్గొన్నారు.

‘నిరంకుశ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలి’

భూపాలపల్లి రూరల్, జూలై 16 : సింగరేణి యాజమాన్యం ఇటీవల జారీ చేసిన నిరంకుశమైన పసుపు, ఎరుపు కార్డుల ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సింగరేణి యాజమాన్యం జారీ చేసిన పసుపు, ఎరుపు కార్డు ఉత్తర్వులు నిరంకుశమైనవని, ఈ సర్క్యులర్ అమలుతో కార్మికులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే కార్డులను రద్దు చేయాలని భూపాలపల్లి ఏరియా టీఐఎఫ్‌టీయూ కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నదన్నారు. గనులు, పని ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగితే కార్మికులను పూర్తి బాధ్యులను చేసి చార్జిషీట్లు, మెమోలు, సస్పెండెడ్ పెండింగ్ ఎంక్వైరీ, షోకాజ్ నోటీసులు ఇస్తున్నారన్నారు. ఉత్పత్తి లక్ష్య సాధనతో పాటు రక్షణ చర్యలపై యాజమాన్యం దృష్టి పెట్టాలని, అప్పుడు మాత్రమే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. యాజమాన్యంతో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ చర్చించి సర్క్యులర్‌ను రద్దు చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజేశం, రాములు, రమేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లోనే చిన్నారులకు నాణ్యమైన విద్య

ఏటూరునాగారం/ములుగురూరల్/మహదేవపూర్/ మల్హర్/ చిట్యాల/ కాటారం, జూలై 16 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన విద్య అందుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రమాదేవి, సరస్వతి, జయప్రద అన్నారు. మంగళవారం మహదేవపూర్ మం డలం బెగ్లూర్, మల్హర్ మండలం మల్లారం, చిన్నతూండ్ల, చిట్యాల మండలం కైలాపూర్ జీపీ పరిధి శాంతినగర్, నైన్‌పాక, కాటారం మండలం రేగులగూడెం, దేవరాంపల్లి, గోపాల్‌పూర్, ములుగురూరల్ మండలంలోని బండారుపల్లి, ఏటూరునాగారం గ్రామాల్లో అమ్మ మాట -అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు చేపట్టి ప్రీస్కూల్ విద్యా విధానం, అంగన్‌వాడీ సేవలపై అవగాహన కల్పించారు. మల్లారం కార్యదర్శి రాజు, అంగన్‌వాడీ టీచర్లు సరస్వతి, నాగలక్ష్మి, సూజాత, రుద్రాదేవి, కాంతమ్మ, పద్మ, విజయ, సుభద్ర, దేవి, సుజాత, కరుణ రజిత, కవిత, ప్రతిభ, కమలాదేవి, అన్నపూర్ణ, రోజ, దివ్య, ఆయాలు రాజేశ్వరి, సరిత, సమ్మక్క, నైన్‌పాక హైస్కూల్ హెచ్‌ఎం ఊర్మిళారెడ్డి, పీఎస్ హెచ్‌ఎం తిరుపతయ్య, అంగన్‌వాడీ టీచర్స్ వినోద, రాజ్యలక్ష్మి, కవిత పాల్గొన్నారు.

తీగజాతి సాగుకు రాయితీలు

సాగును పరిశీలిస్తున్న సంజీవరావు

భూపాలపల్లి రూరల్, జూలై 16 : తీగ జాతి కూరగాయల సాగుకు రాయితీలు ఇవ్వనున్నట్లు జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి డీ సంజీవరావు అన్నారు. మంగళవారం ఆయన జిల్లాలో సాగు చేస్తున్న తీగజాతి కూరగాయల సాగు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సుమారు 170 ఎకరాల్లో పలు రకాల కూరగాయలను రైతులు ప్రతి సంవత్సరం సాగు చేస్తున్నారన్నారు. జిల్లా ప్రజలకు సరిపోయే కూరగాయల ఉత్పత్తి లేక పక్క జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. తీగజాతి సాగుకు రాష్ట్ర ప్రభుత్వం (ఆర్కేవీవై) రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాకు పది యూనిట్స్ (5 ఎకరాలు) పెండాల్స్ కేటాయించారని, ఒక యూనిట్ అర ఎకరం విస్తీర్ణంలో పందిర్లపై తీగజాతి కూరగాయలు సాగు చేసుకోవచ్చన్నారు. జనరల్ రైతులకు 7 యూనిట్లు, ఎస్సీ రైతులకు రెండు యూనిట్లు, ఎస్టీ రైతులకు ఒక యూనిట్ కేటాయించినట్లు చెప్పారు. ఆసక్తి గల రైతులు భూమికి సంబంధించిన పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఫొటోలు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, రూ.100 విలువ గల అఫిడవిట్‌ను ఉద్యానవన శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. అర్హులను ఎంపిక చేసి రాయితీలు కల్పిస్తామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **MOHAMMED SHARUK KHAN** S/o **MOHAMMED PULATH KHAN** (New Name) Previously called **SHAKE SHARUF KHAN** S/o **POLATH KHAN SHAKE** (Old Name) Age: 26 yrs, Occ: Coolie & R/o H.No. 7-146, Vill: Ghanpur (M), Ghanpur (M) Mandal of Jayashankar District T.S., India Solemnly declare.

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం।। చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ఐటీడీఏలో వైద్య శిబిరం

ఏటూరునాగారం, జూలై 16 : స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఐటీడీఏ చరిత్రలోనే తొలిసారి ఉద్యోగుల ఆరోగ్యాన్ని పరిగణలోకి తీసుకుని శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా ఉద్యోగులు విధి నిర్వహణలో తీవ్ర ఒత్తిళ్లకు గురికావడం సహజమని, తరచూ వైద్య పరీక్షలు నిర్వహించుకోవడంతో ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం ఉందన్నారు. కాగా, ప్రతి ఉద్యోగి తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఏపీవో వసంతరావు కోరారు. వైద్య శిబిరంలో బీపీ, షుగర్, డెంగీ, టైఫాయిడ్, సీబీపీ, ఎల్‌ఎఫ్‌టీ, ఆర్‌ఎఫ్‌టీ వంటి పరీక్షలు చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్, ఎస్‌వో రాజ్‌కుమార్, ఆఫీస్ మేనేజర్ శ్రీనివాస్, వైద్యులు నరహరి, సుజాత, మౌనిక, అనూష, ఫార్మాసిస్టు విజయ్, అప్తాల్మిక్ అసిస్టెంట్ వైకుంఠం, ల్యాబ్ టెక్నిషియన్లు శ్రీనివాస్, శ్వేత, అరుణ్, ఎన్‌హెచ్‌ఆర్‌ఎం మేనేజర్ మహేందర్, నాగమణి, స్వరూప పాల్గొన్నారు.

కోతుల దాడిలో శునకం మృతి

భయాందోళనలో గ్రామస్తులు

వాజేడు, జూలై 16 : మండలకేంద్రంలోని స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు, సొసైటీ కార్యాలయం, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు ప్రధాన రహదారుల వద్ద నీత్యం కోతుల బెడదతో కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు భయం భోషన చెందుతున్నారు. నీత్యం ఈ కార్యాలయం వద్ద కోతులు ఉంటూ వచ్చిపోయే వారిపై దాడి చేస్తున్నాయి. మంగళవారం ఎస్‌బీఐ కార్యాలయం వద్ద కోతుల దాడిలో శునకం మృతి చెందింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతుల బెడదను తప్పించాలని కోరారు.

మున్సిపల్ ఆదాయం పెంచాలి

- ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇస్తాం
- కుక్కలు, కోతులను పట్టి వనాల్లో వదలాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- భూపాలపల్లి మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు

కృష్ణకాలనీ, జూలై 16 : మున్సిపాలిటీ ఆదాయ మార్గాలే పెంచే దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పేదలకు అందజేస్తామన్నారు. దీనికి స్థానిక కౌన్సిలర్లు సహకరించాలన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. డివైడర్ల మధ్యలో ఉన్న కోనోకార్పస్ చెట్ల వల్ల ప్రజలకు శ్వాసకోస వ్యాధులు వస్తున్నాయని, వాటిని వెంటనే తొలగించి, వాటి స్థానంలో వేరే మొక్కలు నాటాలన్నారు. కాలనీల్లో మురుగు కాలువలు శుభ్రం చేసి దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, సింగరేణి క్వార్టర్స్, రాజకీయ పార్టీల కార్యాలయాల నుంచి పెండింగ్ లో ఉన్న ఆస్తి పన్నులు వసూలు చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో కుక్కలు, కోతుల బెడద తీవ్రంగా ఉందని, వాటిని పట్టించి వనాల్లో వదివేయాలన్నారు. జెన్కో నుంచి రూ.3 కోట్ల నిధులు తీసుకొచ్చానని, వాటిని నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి కేటాయించనున్నట్లు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టీ రాజేశ్వర్, టౌన్ ప్లానింగ్ అధికారి సునీల్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆస్తుల వివరాలు, 14, 15 ఫైనాన్స్ నిధుల మిగులపై తమకు తెలియాజేయాలని కమిషనర్‌ను కోరగా తనకు తెలియదని, టీపీవో సునీల్‌కు తెలుసని, శానిటేషన్, చెట్ల తీసివేతపై సభ్యులు ప్రశ్నించడంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కు తెలుసని నిర్లక్ష్యంగా సమాధానం చెపారు. వెంటనే ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ ఆస్తులు, ప్రతి శాఖపై కమిషనర్‌కు అవగాహన ఉండాలని, సభ్యులు అడిగినా ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవడం సరికాదని హెచ్చరించారు. వార్డుల సందర్శన చేయకుండా మున్సిపల్ కార్యాలయాన్ని ఎడ్డ కొట్టంలా తయారు చేశాడని మండిపడ్డారు. మీటింగ్ ఎజెండా సైతం సరిగాలేదన్నారు. ఇక నుంచైనా అన్ని శాఖలపై దృష్టి సారించి, సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పూ మునిపల్ ఆస్తులను కాపాడాలని సూచించారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవీన్‌పై కౌన్సిలర్ల ఆగ్రహం

శానిటేషన్ పనులు, నిర్వహణకు ఉపయోగించే వాహనాలపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ పర్యవేక్షణ సరిగా లేదని కౌన్సిలర్లు మండిపడ్డారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, 23వ వార్డు కౌన్సిలర్ మేకల రజితా మల్లేశ్ మాట్లాడుతూ మురుగు కాలువల పరిస్థితి అధ్వానంగా ఉందని, ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయిందన్నారు. మున్సిపల్ పరిధిలో సుమారు 3వేలకు పైగా షాపులు ఉంటే కేవలం 700 షాపులకు మాత్రమే ట్రేడ్ లైసెన్స్‌లు ఇచ్చారని, మిగతా షాపులకు ఎందుకు ట్రేడ్‌లైసెన్స్‌లు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. కాలనీల్లో వాడకో మంచినీళ్ల ప్లాంట్ ఏర్పాటు చేశారని, వాటిని ఎందుకు పర్యవేక్షించడంలేదని ప్రశ్నించారు. దీంతో కమిషనర్ రాజేశ్వర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవీన్ సరైన సమాధానం చెప్పకుండా దాటవేసే దోరణి చేయగా పనులు సరిగా చేయకపోతే ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ డీఈ శ్రీనాథ్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకే బదిలీలు

భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

భూపాలపల్లి రూరల్, జూలై 16 : ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు, సీనియార్టీ ప్రాతిపదికన కౌన్సెలింగ్ నిర్వహించి బదిలీలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిధిలోకి వచ్చే జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, కార్యాలయ సబార్డినేట్ల బదిలీల ప్రక్రియకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు అందజేసిన జాబితా మేరకు ఒకే చోట నాలుగేండ్లుగా పనిచేసిన ఉద్యోగులు ఇచ్చిన ఆప్షన్ మేరకు కోరుకున్న స్థానాలకు పారదర్శకంగా బదిలీ చేస్తున్నట్లు చెప్పారు. మంగళవారం నిర్వహించిన కౌన్సెలింగ్‌కు అందుబాటులో లేని సిబ్బంది ఈ నెల 18న మరోసారి హాజరుకావచ్చని ఆయన తెలిపారు. ఆయా శాఖల జిల్లా అధికారులు వారి కార్యాలయ సిబ్బంది ఈ నెల 28న నిర్వహించనున్న కౌన్సెలింగ్‌కు తప్పక హాజరయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

వెంకటాపురం(నూగూరు), జూలై 16: పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని ఆదివాసీ వన నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహమూర్తి కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని కుమ్రం భీం విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం దాకా ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ తీశారు. అనంతరం కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వీర భద్రప్రసాద్‌కు అందజేశారు. జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సాయి, ప్రతాప్ మద్దతు తెలిపారు.

విద్యుత్ స్తంభానికి పారిన పాద తొలగింపు

‘నమస్తే కథనాని’కి స్పందన

మంగపేట, జూలై 16 : మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ సమీప టీచర్స్ కాలనీలోని ఓవీధిలో విద్యుత్ స్తంభానికి అలుముకున్న పిచ్చిచెట్ల పొదలు తొలగించకపోవడంతో, ఈ నెల 12న రాత్రి 8.55 నుంచి ఉదయం 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిన విషయమై ఈ నెల 14న ‘నమస్తే తెలంగాణ’లో టీచర్స్‌కాలనీలో అంధకారం, 11 గంటలు నిలిచిన విద్యుత్ అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై ఎన్పీడీసీఎల్ సిబ్బంది స్పందించారు. మంగళవారం విద్యుత్‌లైన్‌పై అలుముకున్న పిచ్చి మొక్క తీగ పొదను తొలగించారు.

పొదలను తొలిగించి లైన్‌ను సరిచేస్తున్న లైన్‌మెన్

ఉపాధి సిబ్బంది బాధ్యతతో మెలగాలి

డీఆర్డీవో పీడీ నరేశ్

నివేదికలను వెల్లడిస్తున్న సోషల్ ఆడిట్ బృందం

గణపురం, జూలై 16: బాధ్యతలను గుర్తించి పనితీరు మెరుగుపర్చుకోవాలని, అలా కాకపోతే చర్యలు తప్పవని డీఆర్డీవో పీడీ నరేశ్ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందిని హెచ్చరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధిహామీ పనులపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీవో భాస్కర్, పూర్వ ఎంపీడీవో అరుంధతి ఆధ్వర్యంలో 16వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో జరిగిన రూ.3 కోట్ల పనులకు సంబంధించి వారం రోజులుగా తనిఖీ బృందాలు గ్రామాల్లో పరిశీలించి తయారుచేసిన నివేదికలపై అడిషనల్ పీడీ వసుమతి విజిలెన్స్ అధికారి రుబేదా, క్వాలిటీ కంట్రోల్ అధికారి ధరంసింగ్, విజిలెన్స్ అధికారి రుబీనాతో కలిసి సమీక్ష జరిపారు. జాబ్‌కార్డు ఉన్న వారందరికీ పని కల్పించకపోవడం, పే స్లిప్ అందరికీ ఇవ్వకపోవడం, మస్టర్ల నమోదులో వ్యత్యాసాలు, హరితహారంలో మొక్కలు నాటకపోవడం, సంరక్షణ చర్యలు చేపట్టకపోవడం, పనిచేసిన వారందరికీ వేతనాలు ఇవ్వక పోవడంతో పాటు రికార్డులు సక్రమంగా లేక పోవడం వంటి పలు అంశాలు తనిఖీ బృందాలు ప్రజావేదిక ముందుంచాయి. ఈ విషయంపై పీడీ మాట్లాడుతూ.. జాబ్ కార్డులు ఉన్న వారందరికీ పని కల్పించడంతో పాటు చేసిన పని కూలీల సమక్షంలో కొలతలు నమోదు చేయాలన్నారు. నిర్ణయించిన సమయానికి పనులు మొదలు పెట్టి అందరూ ఒక్కసారే పని ప్రారంభించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రికార్డులు సక్రమంగా లేకుంటే సంబంధిత శాఖ సిబ్బంది, అధికారులు ఇంటికి వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. సోషల్ ఆడిట్ ప్రాథమిక విచారణలో రూ.89వేలు అవినీతిని గుర్తించిన జిల్లా అధికారులు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి అధికారులపై పెనాల్టీ విధించి రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలి

తాడ్వాయి, జూలై 16 : మేడారం జాతర పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించాలని డీపీవో, డీఆర్డీవో శ్రీనివాస్ ఆదేశించారు. జాతర పరిసరాల్లో చేపడుతున్న పారిశుధ్య పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్‌లో దోమలు వృద్ధి చెందడంతో పాటు దర్వాసన వెదజల్లే అవకాశం ఉన్నందున చెత్తా చెదారాలు పేరుకుపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జంపన్నవాగు ఒడ్డున స్నానఘట్టాలను పరిశీలించారు. భక్తులు అధికంగా వచ్చే రోజుల్లో పారిశుధ్య పనులను పెద్దఎత్తున చేపట్టి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కార్యదర్శి సతీశ్‌కుమార్‌ను ఆదేశించారు. ఆయన వెంట ఈవో రాజేంద్రం, ఎంపీవో శ్రీధర్ ఉన్నారు.

కింద పడిన స్లాబ్ పెచ్చులు

తహసీల్‌లో ఊడిపడిన స్లాబ్ పెచ్చులు

భూపాలపల్లి రూరల్, జూలై 16: భూపాలపల్లి తహసీల్‌లోని డిప్యూటీ తహసీల్దార్ గదిలో మంగళవారం స్లాబ్ పెచ్చులు ఊడి కింద పడ్డాయి. ఆ సమయంలో గదిలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో కొన్నేండ్లుగా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో కార్యాలయం గదుల్లో స్లాబ్ పెచ్చులు లేచింది. ప్రభుత్వం మరమ్మతులు చేపట్టాలని అధికారులు కోరారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి

ములుగురూరల్, జూలై 16 : ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం సా యంత్రం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. తాడ్వాయి మండలం మేడారం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఆలకుంట రమేశ్(45) అతడిని బాబాయ్ సారయ్యతో ద్విచక్ర వాహనంపై ములుగుకు బ్యాం కు పని నిమిత్తం వచ్చాడు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన ఉదయ్, బన్నీ బైక్‌పై జంగాలపల్లిలోని బంధువుల ఇంటికి వస్తున్నారు. జిల్లా కేంద్రానికి చేరుకోగానే మసీదు వద్ద రమేశ్ యూటర్న్ తీసుకుంటుండగా ఉదయ్ తన బైక్‌తో వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రమేశ్‌కు తీవ్ర గాయాలు కాగా వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు.

మండలాభివృద్ధికి పనిచేశాం

వీడ్కోలు సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు

గోవిందరావుపేట, జూలై 16 : మండలాభివృద్ధి కోసం పార్టీలను పక్కన పెట్టి రాజకీయాలకు అతీతంగా ఉంటూ తాము అంతా సోదరభావంతో కలిసి పనిచేశామని మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశాహాల్‌లో మంగళవారం మాజీ ఎంపీపీతో పాటు ఎంపీటీసీలకు ఎంపీడీవో జవహర్‌రెడ్డి అధ్యక్షతన ఆత్మీయ అనుబంధ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం తమకు అధికారులు ఎంతగానో సహకరించారని, తాము కూడా ఎన్నికలప్పుడే కాంగ్రెస్, బీఆర్ఎస్ అని పనిచేసి మళ్లీ మిగతా రోజుల్లో అంతా కలిసి గ్రామాలాభివృద్ధి కోసం పనిచేశామన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ, ఎంపీటీసీలను అధికారులు ఘనంగా సత్కరించారు. జడ్పీఫోర్‌లీడర్ హరిబాబు, డీపీవో విజయ్‌చంద్ర, ఎంపీడీవో జవహర్‌రెడ్డి ,ఎంపీటీసీలు శ్రీనివాస్‌రావు, పూర్ణ, రాంచందర్, ఏడు కొండలు, స్వరూప, నాగలక్ష్మి, ఉమా, సూపరింటెండెంట్ సాయి, దుర్గాభవాని, సీనియర్ అసిస్టెంట్ దుర్గేశ్, జూనియర్ అసిస్టెంట్ ఎక్బాల్‌తో పాటు పలువురు అధికారులు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జాలువారుతున్న బొగత

వాజేడు, జూలై 16 : గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలకు బొగత జలపాతం 50 అడుగుల ఎత్తు నుంచి జాలువారింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మంగళవారం పర్యాటకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జలపాతం స్విమ్మింగ్‌పూల్‌లో దిగి స్నానాలు చేస్తూ.. సెల్ఫీలు దిగుతూ ఎంజాయి చేశారు.

జలపాతం వద్ద పర్యాటకుల సందడి

మినీ స్టేడియం స్థల పరిరక్షణకు చర్యలు

కాటారం, జూలై 16 : మండలకేంద్రంలోని కాటారం రెవెన్యూ శివారు సర్వే నంబర్ 49లో మినీ స్టేడియం స్థలాన్ని పరిరక్షించడానికి రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. సోమవారం తహసీల్దార్ నాగరా జు ఆదేశాల మేరకు ఆర్ఐ వెంకన్న, రెవె న్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఆయకట్టు లేని తిమ్మన్నకుంట భూ మిని మినీ స్టేడియం కోసం ప్రతిపాదించగా ఆ భూమిలో కొంత కబ్జాకు గురవుతుండగా ఇటీవల కలెక్టర్‌కు టీ పీసీసీ రాష్ట్ర కార్యదర్శి సుగుణ, చింతకాని మాజీ ఎంపీటీసీ విజయారెడ్డి ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు మొదట హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సర్వే నంబర్ 49లో గల ఐదు ఎకరాలకు పైగా స్థలానికి ప్రహరీ ఏర్పా టు చేసి పరిరక్షించాలని కోరుతున్నారు.

గంజాయి విక్రయదారుల అరెస్టు

వెంకటాపురం(నూగూరు), జూలై 16 : గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ బండారి కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడ్ జీపీ పరిధి గాంధీనగర్ గ్రామానికి చెందిన సుర్జో లక్ష్మణ్, తక్రి నరేశప సెంట్రింగ్ మేస్త్రి పనులను చే స్తుంటారు. ఈ నెల 15న పాలెం వాగు ప్రాజెక్టుకు వెళ్లే మార్గంలో గంజాయి విక్రయిస్తూ అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకున్నా రు. తనిఖీ చేయగా వారి వద్ద 5 కిలోల గం జాయి లభించిందన్నారు. దాని విలువ రూ.1.26 లక్షలు ఉంటుందని, నిందితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు. సమావేశంలో ఎస్సై తిరుపతిరావు ఉన్నారు.

పన్నుల వసూళ్లపై దృష్టి పె